
మహేశ్వరం: శివగంగ ఆలయంలో శమీ పూజలో గ్రామస్తులు


కందుకూరు: శమీ చెట్టుకు పూజలు చేస్తున్న భక్తులు

వైభవంగా విజయదశమి

విజయదశమి వేడుకలను మహేశ్వరం నియోజకవర్గంలో గురువారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అక్కడక్కడ ఏర్పాటు చేసిన జమ్మి వృక్షానికి భక్తులు శమీపూజలు నిర్వహించారు. అనంతరం జమ్మి ఆకును తీసుకొచ్చి ఒకరినొకరు ఇచ్చిపుచ్చుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.


మీర్‌పేట: గాయత్రీనగర్ కూడలిలో రావణ దహనంలో కాలనీవాసులు


మీర్‌పేట: ఎమ్మెల్యే సబితారెడ్డికి జ్ఞాపిక అందజేస్తున్న నవభారత్ యూత్ ప్రతినిధులు


తుక్కుగూడలో రావణదహనం

లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి నివాళి



హుడాకాంప్లెక్స్: లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని గురువారం సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌ఆకుల శ్రీవాణి, తదితరులు మాట్లాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని వారు సూచించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి


ఎమ్మెల్యే సబితారెడ్డికి వినతిపత్రం అందిస్తున్న కటికపల్లివాసులు

కందుకూరు: తమ గ్రామానికి వెళ్లే రహదారి గుంతలమయంగా మారిందని, ఆర్టీసీ బస్సు సర్వీసు కూడా నిలిపేశారని వివరిస్తూ కటికపల్లి వాసులు శుక్రవారం ఎమ్మెల్యే సబితారెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. సమస్య పరిష్కరించాలని వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నూకం నరేష్‌ముదిరాజ్, ఎంట్ల వంశీ పాల్గొన్నారు.

కాలుష్య కారక కంపెనీని తొలగించాలి


నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

చేవెళ్ల: పర్యావరణానికి ప్రమాదకరంగా మారిన కాలుష్య కంపెనీని తొలగించాలని ప్రజలు డిమాండ్ చేశారు. మండల పరిధి అంతారం సమీపంలో మరీన్ ఫుడ్స్, ఫీడ్స్ పేరుతో నిర్వహిస్తున్న చికెన్, ఫీస్, వేస్టేజ్ ప్లాంట్‌కు వ్యతిరేకంగా దసరా రోజున.. ఆ గ్రామస్తులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కంపెనీతో దుర్వాసన వస్తోందని, దాంతో పిల్లలు, వృద్ధులు శ్వాసకోశ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. అందరికీ ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని వాపోయారు. పర్యావరణ దెబ్బతింటోందన్నారు. వ్యర్థాలను భూమిలో పాతి పెట్టడం వలన పంట పొలాలపై ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. ఇదే విషయమై పలుమార్లు.. అధికారులు, నాయకులకు ఫిర్యాదు చేశామని, అయిన ఎవరూ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాలుష్య కారక కంపెనీని తొలగించాలని కోరారు.

ఘనంగా గాంధీ జయంతి


కందుకూరు: బేగంపేటలో నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

కందుకూరు: మండల పరిధిలోని బేగంపేటలో గాంధీ జయంతిని పురస్కరించుకుని గ్రామస్తులు గురువారం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్, బలరామ్, డి.శ్రీకాంత్, ఎం.కుమార్, మధుపతి, కుమార్ పాల్గొన్నారు.

మాజీ మంత్రికి శుభాకాంక్షలు


మహేశ్వరం: దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న మహేశ్వరం బీఆర్ఎస్ నాయకులు


ఎమ్మెల్యే సబితారెడ్డితో అన్నోజిగూడవాసులు


తుక్కుగూడ: శుభాకాంక్షలు తెలుపుతున్న బాకరం వెంకట్‌రాజిరెడ్డి

తుక్కుగూడ: మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి తుక్కుగూడ మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్లు, నాయకులు శుక్రవారం నగరంలోని ఆమె నివాసంలో దసరా సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సప్పిడి లావణ్య రాజు, నాయకులు బాకరం వెంకట్‌రాజిరెడ్డి, ఉప్పునూతల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన అన్నోజిగూడ వాసులు..

కందుకూరు: మండల పరిధిలోని అన్నోజిగూడకు చెందిన బీఆర్ఎస్ నియోజకవర్గం సీనియర్ నాయకుడు కాకి దశరథముదిరాజ్, గౌరెంకల రామకృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు స్థానిక నాయకులు ఢిల్లీ జంగయ్య ముదిరాజ్, ఎడ్ల కృష్ణ, జక్కుల మహేందర్, పుచ్చల మహేందర్, జి.గణేష్‌కుమార్, ప్రభుదాస్, శ్రీశైలం, మహిపాల్‌గౌడ్, విష్ణు, సత్తయ్య, రాంచంద్రయ్య పాల్గొన్నారు.

మహేశ్వరం బీఆర్ఎస్ నాయకులు

మహేశ్వరం: దసరా సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డిని మండలంలోని పలు గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఆమె నివాసంలో పుష్ప గుచ్ఛాలు, జమ్మి ఆకు అందజేసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అందరి ఇళ్లలో కాంతులు విరజిల్లి విజయం పొందాలని ఆమె ఆకాంక్షించారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పని చేయాలని నేతలకు ఆమె సూచించారు.

ముగిసిన నవరాత్రోత్సవాలు


మహేశ్వరం: శివగంగ రాజరాజేశ్వర ఆలయంలో..

మహేశ్వరం నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో నిర్వహించిన నవరాత్రోత్సవాలు ముగిశాయి. ఆయా మండల పరిధిలో శుక్రవారం దుర్గామాత విగ్రహాలను ఊరేగింపు నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.

– కందుకూరు


కందుకూరు: దుర్గామాతను నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు

స్నేహితురాళ్లకు చేయూత

మంచాల: భర్తను కోల్పోయిన స్నేహితురాళ్లకు కొందరు అండగా నిలిచారు. మండల పరిధి ఆరుట్ల గ్రామానికి చెందిన (2006- 2007 పదో తరగతి బ్యాచ్) బూర నిర్మల, నూకం కవితల భర్తలు చనిపోయారు. చిన్న తనంలోనే వారి బతుకుల్లో చీకట్లు కమ్ముకోవడంతో కలత చెందిన బాల్యమిత్రులు.. ఆపన్నహస్తం అందించారు. రూ.64 వేలు ఆర్థిక సహాయం చేశారు. భవిష్యత్తులోనూ ఆదుకుంటామని భరోసా కల్పించారు.

ఘనంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి పుట్టినరోజు

ఇబ్రహీంపట్నం: ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. దసరా రోజున తొర్రూర్ క్యాంపు కార్యాలయంలో ఎంఆర్ఆర్ యువసేన, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానుల, బంధుమిత్రుల మధ్య కేక్‌కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే అభిమానులు.. ఆయనతో తల్వార్ పట్టించి, గుర్రపు బండిలో ఊరిగించారు.